విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం జరిగిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిటెక్ రవి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు, మంత్రి లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా తయారవుతున్నాయన్నారు.?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే పేద విద్యార్థుల కు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోందన్నారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పి స్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పాఠశాలలను నేడు అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నాం.అని తెలిపారు గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు న్నారు. నాడు నిధులు లేక, వసతులు లేక విద్యార్థులు ఇబ్బం ది పడ్డారని కానీ నేడు ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక పాఠశాలలకు మహర్దశ పట్టిందని తెలియజేశారు. కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 6 నవంబర్ 2025 | 8 పేజీలు

భవిష్యత్తే ధ్యేయంగా మెగా పిటిఎం: మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి: చదువుకునే పిల్లల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా మెగా పిటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా, మధుర స్మృతిలా నిలిచిపోయేలా పేరెంట్స్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం మల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలు మంత్రికి పూలతో, కోలాటంతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి లోకేష్ దూరదృష్టితో రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో నాణ్యతమైన యూనిఫార్ములు, బూట్లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ, డొక్క సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత రుచిగా తయారు చేసి పిల్లలకు అందిస్తోందని తెలియజేశారు. రాష్ట్రంలో ఉద్యోగావకాశాల పెంపు దిశగారాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా 16,400 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసిన ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని, ప్రతి నియోజకవర్గానికి సగటున 100-150 ఉద్యోగాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాల వృద్ధి, ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు అండగా డ్రిప్ పరికరాల పై 90శాతం సబ్సిడీ ఇస్తూ డ్రిప్ ఇరిగేషన్ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీలు ఇస్తూ అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

- మండలంలో వైసిపి కథ కంచికే
- తీవ్ర అసంతృప్తిలో సీనియర్ నాయకులు
- రాజీనామాలకు సిద్ధం అంటున్న ప్రజాప్రతినిధులు నాయకులు

దొంగలకు సై.. నాయకులకు నై

విశాలాంధ్ర-చెన్నూరు: విలువ లేని చోట ఉండలేము అంటూ మెజార్టీ వర్గ వైసిపి నాయకులు అంటున్న మాటలు ఇవి. పల్లె నుండి పట్నం వరకు ఎక్కువ మంది నాయకులు ప్రజాప్రతినిధులు అసంతృప్తిలో ఉన్నారు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మునిగే నౌకలా తయారైంది ఆ పార్టీకి రోజురోజుకు గడ్డు పరిస్థితి ఎదురవుతుంది. కొంతమంది చేసే తప్పిదాల వల్ల పార్టీ పరువు దిగజారి పోతోంది. సీనియర్ నాయకుల నుండి జూనియర్ నాయకుల వరకు, గ్రామస్థాయి నాయకుల నుండి మండల నాయకుల వరకు అటు ప్రజాప్రతినిధులు ఇటు ప్రముఖ నాయకులు తీవ్ర అసంతృప్తి లోనవుతున్నారు. అంతేగాక పార్టీలో కొందరు దొంగలకు చోటు కల్పిస్తూ, పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పక్కన పెడుతూ ఉండడంతో పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇవన్నీ ఒక ఎత్తైతే మరొక ప్రక్క ఐదు మంది ఎంపీటీసీలు ఐదు మంది సర్పంచులు ప్రముఖ సీనియర్ నాయకులు పెద్ద క్యాడర్ లో ఉండే వారు కూడా అసహనంతో ఉంటూ, వైసిపీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేసేందుకు సిద్ధమంటూ బహిర్గతంగా చెబుతున్నారు. మండలంలో పెద్ద నాయకులకే న్యాయం జరగకపోతే సామాన్య కార్యకర్తలకు ఏమి న్యాయం జరుగుతుంది అంటూ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. అధిష్ఠానం సైతం సీనియర్ నాయకులను పట్టించుకోకపోవడంతో వారు ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలకు సైతం నామమాత్రంగా పాల్గొంటున్నారు. పార్టీలో పదవుల పంపకంలో ఇష్టాను రీతిలో కట్టబెట్టడంతో పాటు మండల కన్వీనర్ మార్పుపై సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న, జిల్లా స్థాయి నాయకులు ఖండించకపోవడంతో వీటన్నింటిని మండల స్థాయి నాయకులు దృష్టిలో పెట్టుకొని అధిష్ఠానం పై గురువుమంటున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సీనియర్ నాయకుల ప్రమేయం లేకుండా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు వైసీపీ పార్టీలో లేవని ఆ పార్టీ నాయకులు నుండే వినిపిస్తోంది. పార్టీలో ఇటీవల జరుగుతున్న పరిణామాలలో కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీ పదవులకు సైతం రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. పార్టీకి పూర్వ వైభవం రావాలంటే అధిష్ఠానం చొరవ తీసుకొని పార్టీని ప్రక్షాళన చేయకపోతే మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రణాళిక ప్రకారం ఇస్తేమా విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జనవరి 23, 24, 25 తేదీల్లో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా" కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం ప్రశాంతంగా విజయవంతం చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లను పక్కాగా చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులు, ఇజ్తెమా కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి.. కొప్పర్తి పారిశ్రామిక వాడ సమీపంలో 350ఎకరాల విస్తీర్ణంలో జనవరి 23, 24, 25తేదీల్లో నిర్వహించనున్న ఇస్తేమా కార్యక్రమ నిర్వహణా ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇస్తేమా కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రూపొందించిన ప్రణాళిక మ్యాపును పరిశీలించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి అత్యంత ప్రాధాన్యతతో ఈసారి కడప జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. జనవరి మాసంలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యవర్గ కమిటీ సభ్యులు అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు అధికారులు సహకరిస్తారన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్, ట్రాఫిక్, బందోబస్తు, ఫైర్ సేఫ్టీ, బ్యారికేట్స్ తదితర మౌలిక అంశాలపై జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, డిపిఓ రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎస్ఈ భాస్కర్ రెడ్డి, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేరెంట్స్ మీటింగ్స్ ఏర్పాటు చేయడంతో పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య వారధిగా ఉంటుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో తల్లి దండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. తాను 1953వ సంవత్సరం నుంచి 1962 వరకు అనిబిసెంట్ హైస్కూల్‌లో చదువుకున్నానని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ వారి వారి పనులే కాకుండా మన పిల్లలు బాగా చదువుకుంటున్నారా? లేదా అన్న విషయాన్ని గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు.

అంగన్‌వాడి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-వేంపల్లి: అంగన్‌వాడి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సూచించారు. వేంపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో గల అంగన్‌వాడి కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. కేంద్రంలోని సదుపాయాలు, పిల్లలకు అందిస్తున్న పోషకాహారం నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తలాపాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవకతవకలు ఏవీ చోటుచేసుకోకుండా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి చిన్నారికి సమయానికి, నాణ్యమైన పోషకాహారం అందించే విషయంలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా పనిచేయాలని అంగన్వాడి సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సిబ్యాలలోని ప్రభుత్వ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలని ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పిటిఎం కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో పిల్లలతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రవర్తించే తీరు ఎలా ఉంది, తరగతులు బాగా జరుగుతున్నాయా లేదా, పాఠశాలలో క్రీడలు, కళలు, సృజనాత్మక కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించబడుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

...మిగతా 2లో

బడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సింది తల్లిదండ్రులే

విశాలాంధ్ర-మైదుకూరు: ఒనిపెంట మహాత్మా జ్యోతీభా పూలే బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తో పాటు ప్రధాన బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు. కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో నైతిక విలువలు పెంపొందించేలా వారి భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యార్థుల దశను, దిశను మార్చగలిగే సాధనం ఉపాధ్యాయులు మాత్రమే అని అభివర్ణిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన వారి ఆశయానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే

అభివృద్ధికి కళ్లెం వేసినట్లే అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసమే పేరెంట్స్ కమిటీలు దోహద పడుతాయని, విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరం అన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల పూర్వపరాలను పరిశీలిస్తే వారి విద్యాభ్యాసం సాగించిందంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్న విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం అభివృద్ధి పథంలో నడుస్తున్న ఈ గురుకుల పాఠశాల గత నేపథ్యం గమనిస్తే గతంలో కంటే ప్రస్తుతం గురుకులం ఎంతో పురోగతి సాధించిందన్నారు. బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ అదిశేషారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, ప్రిన్సిపాల్ నిర్మల, తహసీల్దార్ రాజ సింహా నరేంద్ర, ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, ఎంపిపి థామస్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, దాతలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మంత్రి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మోడల్ స్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి మండల టీడీపీ అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ షఫీ నాయక్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మదన్ మోహన్, మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్, ఆసుపత్రి కమిటీ చైర్మన్ వెంకట్రామ రాజు, ఎంపీడీవో రెడ్డెయ్య, ఎంఈవో 1చక్రే నాయక్, ఎంఈవో 2 వెంకట సుబ్బయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, చైర్మన్ యనమల మణి విశ్వనాథ్, వైస్ చైర్మన్ చలపతి, ప్రతాప్ రెడ్డి, ఆదిమూలం రామచంద్ర, వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, పక్కీరయ్య, రామాంజనేయులు, రమ్య, పూజ, శివ శంకర్, వెంకటరమణ, పెద్ద రెడ్డెయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తులో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో విద్యార్థుల భవిష్యత్తులో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు.శుక్రవారం ముక్కావారిపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.చిన్న తనం నుంచే పిల్లలకు క్రమశిక్షణ విలువల గురించి చైతన్యం తీసుకురావాలన్నారు. విద్యాబివృద్ధికై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి ఐటీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ అధ్వర్యంలో

ప్రభుత్వ స్కూల్స్‌లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. విద్యార్థుల నడవడకపైన, చదువుపైన తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ ఉంచినప్పుడే అర్ధమౌతుందన్నారు. విద్యార్దులు విద్యతో పాటు వివిధ రకాల క్రీడలలో కూడ రాణించాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల విశ్వనాధ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, స్కూల్ కమిటి చైర్మన్ సుమలత, ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, వెంకటేశ్వర రాజు, రామ్మూర్తి, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం ఎగువమాలపల్లెలో పిడుగు రెడ్డిశేఖర్ (24) అనే వ్యక్తి గురువారం రాత్రి ఊరికి సమీపంలో వ్యవసాయ పొలం వద్ద ఊరి వేసుకొని మృతి చెందినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. పోలీసుల వివరాల మేరకు పిడుగు రెడ్డి శేఖర్ శెట్టిపల్లె ఎగువ మాలపల్లిలో బంధువుల ఇంటిలో ఉన్నట్లు తెలిపారు. వాయల్పాడు మండలం నగిరిపల్లికి చెందిన రెడ్డి శేఖర్ గత ఐదు సంవత్సరాల క్రితం వైజాగ్ చెందిన ఓ మహిళతో సహజీవనం చేస్తూ ఉండేవాడని తెలిపారు. వారి మధ్య మనస్పర్ధలు రావడంతో విడిపోయి వేరుగా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో చెడు అలవాట్లకు బానిసైన అతను మనస్తాపం చెంది గురువారం సాయంత్రం ఎగువమాలపల్లెకు సమీప దూరంలో వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. రెడ్డి శేఖర్ గురువారం రాత్రి ఇంటికి రాకపోవడంతో వారి బంధువులు చుట్టుపక్కల వెతకడంతో చెట్టుకు ఉరివేసుకొని ఉండడం గమనించి శుక్రవారం పోలీసులకు తెలియజేశారు. ఏఎస్ఐ బాదుల్లా పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలపై విచారించారు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 3.0

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రాజబాట వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 3.0కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి పాల్గొని విద్యార్థినిలను ఉద్దేశించి పలు సూచనలను ఇచ్చారు. ఈ పాఠశాల 100సంవత్సరాల క్రితం నుండి నడపబడుతున్నదని ఎంతో మంది ఇక్కడ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. అనంతరం గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన క్రీడా ఫోటిలలో పలమనేరు, అహెూబిలం ప్రాంతాలలో పాల్గొని క్రీడలలో విజయం సాధించిన పలువురు విద్యార్థినీలను అభినందించి ప్రభుత్వం నుండి పంపిన బంగారు, వెండి పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, పాఠశాల ఛైర్మన్ సమీరాతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్టియు నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-రామసముద్రం: మండల ఎస్టీయూ ఎన్నిక శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగింది. మండల ఎస్‌టియు నూతన అధ్యక్షులుగా ఆయూబ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆర్థిక కార్యదర్శిగా సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మండల గౌరవ అధ్యక్షులుగా శివశంకర్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా చెంగల్రాయ చారి అదనపు ప్రధాన కార్యదర్శిగా కేశవ్ కుమార్ మహిళా కన్వీనర్లుగా రాధమ్మ, కుసుమ, సిపిఎస్ కన్వీనర్లుగా కృష్ణమూర్తి, కృష్ణయ్య మైనార్టీ కన్వీనర్లుగా సయ్యద్ బాషా, ఇర్ఫాన్ ఉపాధ్యాయ వాణి కన్వీనర్‌గా సుధాకర్, ఉపాధ్యక్షులుగా సోమశేఖర్, షాహిరా, రెడ్డమ్మ, జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు మరో 20మందిని మండల కార్యవర్గంలో పదిమందిని జిల్లా కార్యవర్గంలో ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా కౌన్సిలర్లుగా కడియాల మురళి, సుబ్బారెడ్డి, నరసింహులు, అనిల్‌కుమార్, మనోహర, ప్రకాష్ రెడ్డి, మహీదర్ రావు, జగన్నాథ్ రెడ్డి, నరసింహులు, సుధాకర్, వెంకట ప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. రాష్ట్ర ఎస్‌టియు ఉపాధ్యక్షుడు కడియాల మురళి రాష్ట్ర కమిటీ కన్వీనర్ సుబ్బారెడ్డి ప్రధానోపాధ్యాయులు మహీదర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొబైల్ ఫోన్లకు దూరమైతేనే చదువుపై ఏకాగ్రత

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరమైనప్పుడే చదువుపై ఏకాగ్రత కలుగుతుందని ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్రలు పేర్కొన్నారు. పులివెందుల మండలం అచ్చవెల్లి జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు, రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డిల పర్యవేక్షణలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో జాగ్రత్తలు గమనించాలని తెలిపారు. ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాలలు బలమైన పునాదులు వేస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయం కృషితో విద్యార్థుల పురోగతి కోసం కృషి చేస్తున్నామన్నారు. అందరూ కలిసి సహపంక్తిగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ఆరగించారు. పాఠశాల కమిటీ చైర్మన్ లు షరీఫ్, మంజుల, సెక్రటరీ జ్యోతి, ఉపాధ్యాయులు సూర్యుడు నాయక్, శ్రీనివాసులు, బాలయ్య, నాగరాజు నాయక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

మొదటి పేజీ తరువాయి

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి, విద్యార్థులు తీసుకునే ఆహారంపై వారి అభిప్రాయాలను స్వయంగా పిల్లలు మరియు తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పేరెంట్-టీచర్ సమావేశంలో పాల్గొని, విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభివృద్ధి, ప్రవర్తన తదితర అంశాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, అందుకే విద్యా హక్కు మాత్రమే కాకుండా, సమగ్రాభివృద్ధి హక్కు కూడా వారికి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాలలో పాలనా సౌలభ్యం కోసం కార్యాలయాల నిర్మాణం

విశాలాంధ్ర-సంబేపల్లె: గ్రామాలలో స్థానికంగా ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీ భవనాలను మంజూరు చేసినట్లు మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్ద బిడికిలో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి నర్సారెడ్డి,డిపిఓ రాధమ్మ, డ్వామా పిడి వెంకటరత్నం, ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి స్వాగతం పలికారు. మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ బద్దు నాయక్, తిరుపాల్ నాయక్

తో కలిసిపూజలు నిర్వహించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, సుబ్బరాజు యాదవ్ డిప్యూటీ ఎంపీడీవో సునీల్ పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాదులు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాదులు వేస్తున్నారని ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. మండలంలోని ఆర్ తుమ్మలపల్లి గ్రామంలోని శారదా ప్రభుత్వ ప్రాథమిక పాఠాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు శివశంకర్, పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రకళల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా బోధన చేస్తున్నాయన్నారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. అలాగే సెల్‌ఫోన్లకు విద్యార్థులను దూరంగా ఉంచాలని కోరారు. వెల్ఫేర్ అసిస్టెంటు సెక్రటరీ హరి ఓబులరెడ్డి, మహిళా పోలీస్ నీలిమ, ఆదిత్యా బిర్లా ఎగ్జిక్యూటివ్ శైలేంద్రకుమార్, పంచాయతీ సెక్రటరీ గురప్ప పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION KADAPA

'ap'e-procurement Tender Notice. 872844 to 872931/ATO/25-26 dt.05.12.2025

S.No.	Description	No.of Works	Esti. Rs. in lakhs
01	NCAP	06	107.94
02	General Funds	10	81.00
	TOTAL:	16	188.94

	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
01	05/12/2025 5.00 PM	22/12/2025 03.00 PM	22/12/2025 03.30 PM

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P

Commissioner,
Kadapa Municipal Corporation,
YSR District.

దేశం గర్వపడే విధంగా తయారుకండి

- ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: విద్యార్థి దశ నుండే పిల్లలు దేశం గర్వపడే విధంగా త యారవ్వడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయు లు పాత్ర కీలకమని ఎమ్మెల్సీ ఎంవి రామచం ద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని మున్సిపల్ మెయిన్ పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు దేశానికి సేవ చేస్తున్న వేలాది మంది అధికారులు డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులు అంద రూ ఎక్కువ భాగం ప్రభుత్వ పాఠశాలలో చదివినవారే. అని తెలిపారు. అది మన అం దరికి గర్వకారణం. గత ప్రభుత్వంలో విద్యా విధానములలో పెను మార్పులు తీసుకొస్తూ నాడు - నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలను మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మార్చడం జరిగినదన్నారు. నాడు-నేడు క్రింద జిల్లాలో చాలా పాఠశాల లు 90% పనులు పూర్తి చేసుకొని చాలా బి ల్డింగులు అలాగే వుండి పోయినాయి. వెం టనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆ 10% మిగిలిపోయిన పనులను పూర్తి చేసి బిల్డిం గులు అన్ని విద్యార్థులకు అందుబాటులో తేవలసినదిగా కోరినారు. తల్లి తండ్రుల గురించి మాట్లాడుతూ మీ త్యాగం, మీ శ్రమ పిల్లల విజయానికి పునాది వంటిదని ప్రతి రోజు పిల్లలను పాఠశాలకు పంపించడం, మొబైల్ ఫోన్లకు దూరంగా పెట్టడం చదు వుపై సంపూర్ణ దృష్టి పెట్టడానికి చూడడం, ఉపాధ్యాయులతో తరచూ సంప్రదింపులు కొనసాగించడం తల్లి తండ్రులు అందరూ ఈ సందర్భంగా ఒక తల్లి తండ్రి మారితే ఒక కుటుంబం మారుతుందని, ఒక కుటుంబం మారితే ఒక గ్రామం మారుతుందని, గ్రామం మారితే రాష్ట్రం మారుతుందని, రాష్ట్రం మారితే దేశం మారుతుందని తెలియజేశారు. ఈ పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల అభివృద్ధికి నా సహకారం

అందిస్తానని తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు బాగా చదవండి. క్రమశిక్షణగా వుండండి. తల్లి తండ్రులను, గురువులను గౌరవించండి. అప్పుడే మీలో ఒక మార్పు వచ్చి సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తయారు అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి రూ.75మంజూరు చేయించాం

విశాలాంధ్ర-బి.కోడూరు: మండల పరిధిలో ని సగిలేరు అంబేద్కర్ గురుకుల పాఠశాల ప లు అభివృద్ధి పనులకు టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.75 లక్షలు మంజూరు చేయించామని మండల టిడిపి అధ్యక్షుడు రా మచంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాఠ శాలలో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీ ట్ కు హాజరయ్యారు.. ఆయన మాట్లాడు తూ.. ఇటీవల ఈ పాఠశాలను బ్రహ్మంగారి మఠంలో ఉన్న మహ గురుకులానికి షిఫ్ట్ చే యాలని ఆలోచన వచ్చిన వెంటనే టిడిపి ఇ న్చార్జి రితీష్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకే ష్ ను కలసి పాఠశాలను ఈ ప్రాంతంలోనే ఉండేలా కృషి చేశామన్నారు. అప్పటినుండి

ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.75లక్షలు మంజూరు చేయించామ న్నారు. అతి త్వరలో ఈ కళాశాల నుండి ఒ కరిని మా పార్టీ తరపున ఒక కమిటీగా ఏర్ప డి రితీష్ రెడ్డి ద్వారా మంత్రి నారా లోకేష్ ను కలసి పాఠశాల అభివ ృద్ధికి ప్రణాళిక రూ పొందిస్తామన్నారు. విద్యా కమిటీ చైర్మన్ రామయ్య, నాయకులు పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ సందర్శన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న మెరుగైన వసతులపై త్వరలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ సందర్శన చేస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొ జ్జ తిరుమలేష్ తెలిపారు. శుక్రవారం నగరం లోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో జి ల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. తిరుమ లేష్ మాట్లాడితు గత ప్రభుత్వం కంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వం సంక్షేమ విద్యార్థులకు మె రుగైన వసతులకు పెద్ద పీట వేసిందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతినిత్యం విద్యాశాఖ పై న ప్రత్యేక శ్రద్ధవహిస్తూ ఎప్పటికప్పుడు విద్యా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్నా ఎస్సి, ఎస్టీ, బిసి హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిధులు, వాటి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిం

దన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని వారికి సంబంధించి పర్యవేక్షణ ఉండేవిధంగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్ర మంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చేతన్ కుమార్ రెడ్డి, అధికార ప్రతినిధి సిద్ధార్థ రాయల్, కార్యదర్శులు అక్షయ్ కుమార్ రెడ్డి, రమేష్, జమ్మలమడుగు అధ్యక్షుడు మహేష్, మైదుకూరు ఇంచార్జ్ అమృత్, అధ్యక్షుడు భరత్ సింహా, నాయకులు అబ్దుల్, హరి, సాదిక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చేతి వంటలే అమృతం

- మండల విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-రాజంపేట: అమ్మ చేతి వంటలే అమృతమని ఎంఈఓలు రఘునాధ రాజు, సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం ఫ్యూచ ర్ మైండ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ నంద కిషోర్ ఆధ్వర్యంలో మాస్టర్ చెఫ్ కార్యక్రమా న్ని అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 100మందికి పైగా విద్యార్థినీ-వి ద్యార్థులు, వారి తల్లిదండ్రులు విభిన్నమైన మరియు ప్రకృతి సిద్ధమైన ఆహార పదార్థాలు, వంటకాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథు లుగా ఎంఈఓలు రఘునాధ రాజు, సుబ్బరా యుడు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వీధుల్లో విక్రయించే ఆహారం తీసుకోకూడదని, అమ్మచేతి వంటలు ఆప్యా యత ఉంటుందని, ఇంటిలో ప్రకృతి సిద్ధంగా వండుకునే వంటల్లోనే పోషకాలు లభిస్తాయ

ని తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు కరస్పాండెంట్ నందకిషోర్ నిర్వ హించే విభిన్న కార్యక్రమాలు మిగతా అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. కరస్పాండెంట్ నందకిషోర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చిన్నతనం నుండే సృజనాత్మకతతో పాటు సేవా కార్యక్రమాల పట్ల స్పృహ కలిగించేం దుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజు లు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు భాగ్య, స్రవంతి, సబిన, మెహతాబ్, షాహిన, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి ప్రభుత్వమే అందించాలి

- ఎస్టియు పోరుమామిళ్ల మండలశాఖ

విశాలాంధ్ర-బి.కోడూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు నిర్వహించడా న్ని ఎస్టియు స్వాగతిస్తుందని, అయితే అందు కు తగిన క్రీడా సామాగ్రిని ప్రభుత్వమే అం దించాలని ఎస్టియు పోరుమామిళ్ల మండల శా ఖ అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శులు ఏ.జయ రామిరెడ్డి, ఎస్.అబ్దుల్ హుస్సేన్, కే.బాలచెన్న య్యలు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉపాధ్యాయులు వివిధ క్రీడలల్లో సాధన చేయుటకు క్రీడాసామాగ్రి అందుబాటులో లేకపోవడం వలన సరైన సాధ న చేయలేక పోతున్నారన్నారు. అదేవిధంగా క్రికెట్ బంతిని కూడా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత నిబంధనల మేరకు ఉన్న బంతితో ఉపాధ్యాయులకు తీవ్ర ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. క్రీడా సామాగ్రి తో పాటు ప్రథమ చికిత్స పెట్టెను కూడా ప్రభుత్వమే అందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి

విశాలాంధ్ర-కలసపాడు: విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటిం గ్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగా నో దోహదపడుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ.లక్ష్మీసృజన పేర్కొన్నారు. మం డల కేంద్రమైన కలసపాడు లోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల యందు ఎస్ఎంసి చైర్మన్ ఇ.మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన మెగాపిటిఎం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీసృజన మాట్లా డుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గాన్ని బలోపేతం చేసే దిశగా పలురకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆ క్ర మంలో మెగాపిటిఎం లు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ అంశం అన్నారు.ఈ సమా వేశాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి గురించి, పాఠశాల సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తల్లిదండ్రులు కూడా పాఠశాలలకు ప్రభుత్వం అందజేస్తున్న నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రా ధాకృష్ణ విద్యార్థిమిత్రకిట్లు, మనబడి మన భవిష్యత్తు, తల్లికి వందనం తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పిల్లల

భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నా రు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్య మైన విద్య లభిస్తుందన్నారు. 1984-85 వి ద్యా సంవత్సరంలో 5వ తరగతి చదివిన పూ ర్వ విద్యార్థులు ఎం.శేఖర్ బాబు, కే.పెద్దమా లాలి, బి.ఎన్.వి.ప్రసాద్ మిత్రబృందం సుమా రు 15వేల రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టంను పాఠశాలకు వితరణ చేశారు. అదేవి ధంగా కలసపాడుకు చెందిన ఎల్ఐసి ఏజెం ట్ చాటకొండు బాలకృష్ణ ఆట వస్తువుల నిమిత్తం రెండు వేల రూపాయలు విరాళం ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు బి.భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్ బా బు, రమణారెడ్డి, చెన్నయ్య, ఎస్ఎంసి సభ్యు లు కవిత, చంద్రకళ, ప్రేమలత, శశికళ, ర మణమ్మ, వార్డు మెంబర్ జాలాది నారాయ ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తమిళనాడు-వారణాసి బృందానికి తహసిల్దార్ సాదర ఆహ్వానం

విశాలాంధ్ర-రాజంపేట: దేశంలోని రెండు పు రాతన జ్ఞాన కేంద్రాల మధ్య శతాబ్దాల నాటి స జీవ సంబంధాలను తిరిగి బలోపేతం చేయడా నికి 2022లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించి తలపెట్టిన "ఏక్ భారత్-శ్రేష్ భారత్ " కార్యక్రమంలో భాగంగా తమిళనాడు నుండి వారణాసికి వెళ్లే బృందం శుక్రవారం రాజంపేటకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు శుక్రవారం తహసిల్దార్ పీర్ ము న్నీ రెవెన్యూ సిబ్బంది మరియు ఎమ్పీవో నాయ కులు, మన్నూరు గ్రామస్తులతో కలిసి మన్నూ రులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏక్ భారత్-శ్రేష్ భారత్ బృందానికి సాదర స్వాగ

తం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి యా త్ర సజావుగా సాగాలని ఈ సందర్భంగా తహ సీల్దార్ ఆకాంక్షించారు. మీరు యాత్ర ఈనెల 2వ తేదీన తెన్కాసిలో ప్రారంభమై పదవ తేదీన వారణాసిలో ముగుస్తుందని, వారి యాత్రకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారికి స్వాగతం పలకడం జరిగిందని తహసిల్దార్ వివరించారు.

ఘనంగా మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-బి.కోడూరు: పోరుమామిళ్ల మం డలంలోని కృష్ణంపల్లె జిల్లా పరిషత్ పాఠశాల నందు మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఘ నంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎం పీడీవో ఉపేందర్ రెడ్డి, తాహసీల్దార్ చంద్రశేఖ ర్ రెడ్డి పాల్గొన్నారు. తాహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు చదువు యొక్క గొప్పత నాన్ని విద్యార్థులను అన్ని రంగాలలో ఎలా రా ణించాలనే వాళ్ళు సూచనలను తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే జెండా వందనానికి, స్టే జి నిర్మాణానికి కొండ రామకృష్ణారెడ్డి, రామల క్ష్మి రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లా రెడ్డి, రమేష్ రెడ్డి, గురువు రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, రఘురామిరెడ్డి వీరు కలిసి 75 వేల రూ పాయల నగదును ఎమ్మార్వో, ఎంపీడీవో చేతు లు మీదుగా ప్రధానోపాధ్యాయురాలు సునీతకు

అందజేశారు. అనంతరం ఎమ్మార్వో చంద్రశేఖ ర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి వారి భవిష్య త్తుకు మంచి మార్గాన్ని సూచించాలన్నారు. ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదం డ్రులు తమ పిల్లలను బాగా చదివించి పా ఠశాలలకు క్రమం తప్పకుండా పంపించాల న్నారు. పాఠశాలకు అవసరమగు మరమ్మతు లు, మౌలిక వసతులు కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

న్యూస్ రీల్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు బండపల్లి బసన్న 5 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు బండపల్లి భాను ప్రకాష్ ఆర్థిక సహాయంతో ఈ మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం దాత బండపల్లి భాను ప్రకాష్ మాట్లాడుతూ మా తండ్రి బండపల్లి బసన్న గారి 5వ వర్ధంతి సందర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. మాజీ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి, జి.రామ్ కుమార్ పాల్గొన్నారు.

మెరుగుపరచడానికే మెగా పీటీఎం

విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థుల అభ్యా సం, భవిష్యత్తు దృష్ట్యా ఉపాధ్యాయులు తల్లి దండ్రుల మధ్య సంబంధాలను మెరుగుప రచడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం 3.0కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని వైస్ ఎం పీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ పేర్కొన్నారు.శుక్రవారం మం డల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బా లుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీ చర్స్ పేరెంట్స్ మీటింగ్లో మండల విద్యాధి కారి పిల్లి నాగరాజుతో కలసి వారు పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల స మగ్రాభివృద్ధికి పాఠశాల తల్లిదండ్రుల మ ధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర-బి.కోడూరు: ప్రైవేటు కళాశాల లు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ధీటుగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని రూపొందించారని పోరుమా మిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ పేర్కొన్నారు. పోరుమా మిళ్లలోని ఉర్దూ ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగే 3.0 మెగా పేరెంట్స్ డే ముఖ్యఅతిథిగా యన మల సుధాకర్ హాజరయ్యారు. జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ వెంకటలక్ష్మి, జిల్లెల్ల రమణారెడ్డి, గద్దం వెంకటేశ్వర్లు, షరీఫ్, సత్యం ప్రతాప్ (మార్కెట్ యార్డ్ డైరెక్టర్), నీటిపారుదల చైర్మన్ తోట వెంకటయ్య, రమణ, పాల్గొన్నారు.

శ్రీభుజంగేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్దన్, ఇఓ వెంకట సుబ్బారెడ్డి, ఆలయ ట్రస్టు చైర్మన్ ఉంగరాల సురేంద్రకుమార్ సమక్షంలో మండల కేంద్రంలోని శ్రీభుజంగేశ్వర దేవస్థానం హుండీ ఓపెన్ చేసి ఏలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా ఆలయ అర్చకులు బోయలకుంట్ల పవన్ కుమార్ శర్మ,ధూర్జటి యోగేశ్వరశర్మ, భక్తులు సాయికుమార్, లీలాకృష్ణ, నాగబాలాజీ, శంకర్, అటెండర్ హరినాద్, మహిళా భక్త బృందం తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో లెక్కించారు.భక్తుల మొక్కుబడుల ద్వారా, కానుకల ద్వారా 5లక్షల 30వేల 736 రూపాయలు ఆదాయం వచ్చింది. గత సంవత్సరం 9 డిశంబర్ 2024 న హుండీ లెక్కించారు. తరువాత 5 డిశంబర్ 2025 న శుక్రవారం ఉదయం హుండీ ఆదాయాన్ని లెక్కించారు.

ప్రతి ఓటర్లను గుర్తించండి: తాహసీల్దార్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాల వారిగా ఓట్లరు జాబితాను పరిశీలన చేయాలని తాహసీల్దార్ కార్తీక్ పేర్కొన్నారు. శుక్రవారం బీఎల్ఓలతో తాహసీల్దార్ కార్యాలయంలో బిఎల్వోలు, సూపర్ వైజర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తహశీల్దార్ కార్తిక్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన ఆదేశాలతో ప్రతి బిఎల్వోలు గ్రామ పరిధిలో వెళ్లి ఓట్ల జాబితాను పరిశీలన చేసి వారి వివరాలను ఆధార్ కార్డ్ నమోదు చేయాలన్నారు. అదేవిధంగా 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కును కల్పించాలని బిఎల్వోలు 2026 ఎస్ఐఆర్ నేషనల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలక్షన్స్ మ్యాపింగ్‌పై వారికి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ఓటర్ల డబుల్ ఎంట్రీ కాకుండా చూడాలని గతంలో కూడా డబల్ ఎంట్రీ జరిగాయని ఒకరి ఫోటో మరొకరికి మరో ఫోటో మరొకరికి వచ్చాయని అటువంటి తప్పిదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్వోలపై ఉందన్నారు. రెవెన్యూ అధికారులు బిఎల్వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పేరెంట్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లి గ్రామం నందు గల కస్తూర్బా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మేఘా పేరెంట్ మీటింగ్‌లో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించి, విద్యార్థులకు ఇచ్చిన లెర్నింగ్ టూల్స్ ను పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి, ఎలా నేర్చుకోవాలో ఆయన వివరించారు. మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ సంస్కరణల్ని గురించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి కి విద్యార్థులు అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉండాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చదువుల పైన వారి ప్రవర్తనలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని మండల ప్రజా పరిషత్, అధ్యక్షులు చిలేకాంపల్లి వీర నారాయణ రెడ్డి మండల ప్రజా పరిషత్అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణలో చదువుకున్నప్పుడు విద్యార్థి యొక్క భవిష్యత్తు ఎంతో మెరుగుపడుతుందని విద్యార్థులు మంచి చదువుతో పాటు మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షారు. ఉపాధ్యాయులు చక్కటి విద్యా బోధనలతో ప్రభుత్వం విద్యకు కోట్లాది రూపాయల ఖర్చు చేస్తుందని ప్రతి విద్యార్థి చక్కటి విద్యాబోధనలో పోటీ తత్వం తో మంచి మార్గాన్ని ఎన్నుకోవాలని అన్నారు.అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల విద్య కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ యూనిఫామ్ ఉచిత పాఠ్యపుస్తకాలు మంచి రుచికరమైన భోజనాలను మెనూ విధంగా అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చదువులో పోటీతత్వంతో ముందుకు పోవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారులు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రతాప్ రెడ్డి విజయలక్ష్మి, ఇంటిగ్రేటెడ్ వసంత గృహాధికారి, మునియ్య, సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి లక్కినేని బాబు, వెంకటేశ్వరమ్మ, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం, చైర్మన్ యల్లటూరి సాంబ శివారెడ్డి పూజ శివయాదవ్ పాల్గొన్నారు.

శోభాయమానంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప కెఎస్ఆర్ఎం కాలేజ్ నందు గల ఇండోర్ స్టేడియం లో అంబళం పూజ గురువారం రాత్రి మార్గశిర పూర్ణిమ రోజు పెద్ద యెత్తున నిర్వహించారు. లోక కల్యాణార్థం, సమాజ శ్రేయస్సు కొరకు మానవాళికి మంగళ ప్రదం చేకూరాలని ఆకాంక్షిస్తూ కన్య స్వాముల యాత్ర శుభప్రదం కావాలనే సంకలిపిస్తూ ఈ అంబాలం పూజ నిర్వహించాం అని కందుల విద్యా సంస్థల అధినేత, వైస్‌చైర్మన్ డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) తెలిపారు. స్వామి వారి ఉత్సవ మూర్తికి అభిషేకం, పడి మెట్ల పూజ, అష్టోత్తర శతనామావళి, భజన కార్యక్రమాలు, నిర్వహించారని తెలిపారు. గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు ఎంతో నిష్ట తో చేస్తున్న పూజ, భజన, గ్రామోత్సవం, వారి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనిషి జీవితానికి శాంతి చేకూరుతుందని పండితులు తెలిపారు. పైడి కాల్వ చెన్న కేశవ స్వామి ఆలయ గురుదేవులు పరమ పూజ్యులు శ్రీ హరి నారాయణ స్వామి మాట్లాడుతూ శబరిమల అయ్యప్ప స్వామి వారి పరిపూర్ణ కృప కటాక్షాలతో సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, లోక కల్యాణార్థం, మన అందరి తరుపున కందుల చంద్ర ఓబుల్ రెడ్డి చేస్తున్న అంబలం పూజ కార్యక్రమంలో పాల్గొనడం మన అదృష్టం అని వేద మంత్రోచ్చారంతో ఆశీర్వదించారు. దాదాపు 1500మంది స్వాములు పాల్గొని భజనలు, శరణు గోషలుతో ఇండోర్ స్టేడియం మొత్తం శోభాయమానంగా అలంకరించి పూజలు నిర్వహించారు.తదుపరి స్వామి లందరికీ భిక్ష ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ, కందుల విద్యా సంస్థల అధినేత మరియు వైస్ చైర్మన్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీఎన్ ప్రసాద్, కాలేజ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు

మన జ్ఞానం మన దేశ ప్రయోజనాల కోసమే..

విశాలాంధ్ర-కడప వైవీయూ: మన దేశ పౌరుల జ్ఞానం దేశ ప్రయోజనాల కోసం వినియోగం అయితే దేశం పూర్వ అభివృద్ధి దిశగా వెళుతుందని పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెడ్ ప్రొఫెసర్ ఆర్. కాసిలింగం అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం, కడపలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, "క్రాస్-ఫంక్షనల్ మేనేజ్‌మెంట్ అనలిటిక్స్ ఫర్ బిజినెస్ సక్సెస్" అనే రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను కన్వీనర్, డిపార్ట్‌మెంట్ హెడ్ డా.పి.సరిత ఆధ్వర్యంలో అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కాశీ లింగం మాట్లాడుతూ ఇంతకాలం వ్యవసాయంపై ఆధారపడిన మనం ఇవాళ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన ఆధారపడుతున్నామని తెలిపారు. అనంతరం జరిగిన సెషన్‌లో "ఫైనాన్షియల్ అనలిటిక్స్ ఇన్ బిజినెస్ సక్సెస్" అనే అంశంపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. "రోల్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ అనలిటిక్స్ ఇన్ బిజినెస్ సక్సెస్" అనే అంశంపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పి.మురుగన్ ఉపన్యసించారు. ప్రధాన మంత్రి ఉచ్చతర శిక్ష అభియాన్ సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల సెషన్‌లలో విద్యార్థులు తమ జ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. కన్వీనర్ డా.సరిత మాట్లాడుతూ ఎంబీఏ శాఖ గురించి, అలానే రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహణ ఉద్దేశం, థీమ్స్ గురించి వివరించారు. ఎంబీఏ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ అమృతప్రసాద్ రెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, డా.సుబ్బారెడ్డి, అధ్యాపకులు అనిల్ దేవకుమార్, వెంకటరమణ రాజశేఖర్ సుధీర్‌కుమార్, అబ్దుల్ కపూర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాజంపేటను జిల్లా కేంద్రంగా తక్షణమే ప్రకటించాలని పార్టీలకు అతీతంగా ముస్లిం నాయకులు కార్యకర్తలు అభిమానులు శుక్రవారం పెద్ద మసీదు దగ్గర నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు శాంతియుతంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముస్లిం నాయకులు మాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం చేయడం వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సరైన బస్సు సౌకర్యం గానీ, రైలు సౌకర్యం గానీ లేక అవస్థలు పడుతున్నామన్నారు. 27 వేల మంది ముస్లిం తరపున పార్టీలకు అతీతంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. 80వేల మంది ముస్లిం ఓటర్లు అందరూ రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ర్యాలీ అనంతరం తహశీల్దార్ కోనేటి అమర్ నాథ్‌కు, అర్బన్ సిఐ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేసి విరమించారు.

పురాతన దేవాలయాల అభివృద్ధికి చర్యలు ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఉన్న పురాతన దేవాలయాల అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా దేవాదాయ సహాయ కమిషనర్ విశ్వనాథ్ వెల్లడించారు. శుక్రవారం నూలివీడు గ్రామంలోని నల్లబాతిని వారి పల్లె ప్రాంతంలో శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించనున్న రామాలయ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్‌కు వచ్చిన ఆలయ దరఖాస్తుల మేరకు స్థలాలను పరిశీలించి నివేదికను కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖలో రిజిస్టర్ అయి పబ్లికేషన్ పూర్తయిన పురాతన ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 36 ఆలయాలకు దూప, దీప, నైవేద్య సేవల కోసం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎండోమెంట్ ఏఈ రవితేజ, స్థానికులు హిమకర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారం అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే ఉపాధ్యాయులే కాకుండా వారి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని 28 డివిజన్ టిడిపి యువ నాయకులు అబ్దుల్లా అన్నారు. శుక్రవారం కడప నగరంలోని బుచ్చెర స్ట్రీట్ లో ఉర్దూ హై స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో 28 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. పిల్లల పాటలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, వారిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమల్, కరిముల్లా, మాలిక్, రియాజ్, మన్సూర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

- ప్రజా వైద్యాధికారి సొదాగిరి రమేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదని ప్రతి ఒక్కరు చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజా వైద్యాధికారి సొధా గిరి రమేష్ అన్నారు. శుక్రవారం కడప నగరంలోని మయూర టిఫిన్ హోటల్‌ను ఆయన సందర్శించారు. హోటల్ నందు పరిశుభ్రంగా ఉండా అని పరిశీలించారు ఎప్పటికప్పుడు కప్పులు ప్లేట్లు వేడి నీళ్లతో శుభ్రం చేయాలని హోటల్ యజమానులకు సూచించారు. అనంతరం నగరంలోని 4,19,33,వ డివిజన్‌లలో చెత్త సకాలంలో వెళుతుందా లేదా అన్న అంశంపై ప్రజలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందన్నారు. చెత్తను ఇంట్లోనే తడి పొడి చెత్తలను వేరుచేసి వాహనదారులకు అందించాలని స్థానికులకు అవగాహన కల్పించామన్నారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ లోని చాలా కాలంగా పేరుకుపోయిన పెద్ద కాలువలో డీసిల్టేషన్ ను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-మైలవరం: ఆశాల సమస్యలపై అధికారులకు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆశ వర్కర్స్ యూనియన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం జమ్మలమడుగులో నిర్వహించిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నియోజకవర్గ మహాసభ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాదు మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లైన ఆశా కార్మికుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని కార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ సాగిన రైతాంగ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్లు పోరాడాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఆశా వర్కర్లు నేషనల్ హెల్త్ మిషన్లో అతి తక్కువ జీతాలతో మాతా, శిశు సంరక్షణకు పని చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసర సేవలు అందించాలని ఆశాలపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, భేటీ బచావో- బేటీ పడావో నినాదాలు ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఆశా వర్కర్ల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. వేతనాలు చాలాక కుటుంబ పోషణ భారమై ప్రైవేటు ఫైనాన్స్‌లు పెద్ద అప్పులు తీసుకొని అప్పులు చెల్లించలేక ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పని భారంతో మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలై మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశా కార్యకర్తలను పారిశుద్ధ కార్మికులుగా చూస్తున్నారని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులను భర్తీ చేసి పనిభారం తగ్గించాలని, ఏఎన్ఎం జీఎన్ఎం వంటి పర్మనెంట్ పోస్టుల నియామకాలలో శిక్షణ పొందిన కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించారు. కులాయమ్మ, చంద్రలీల, విజయ, పుల్లమ్మ, కమల్, కుమారి, నరసమ్మ, సంతోషమ్మ, హుస్సేనమ్మా, లాల్‌భాయ్, పద్మావతి పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-వేముల: వేముల మండలంలో స్మార్ట్ కిచెన్ బిల్డింగ్ నిర్మాణం(సెంట్రల్ కిచెన్) పనులను పర్యవేక్షించిన పులివెందుల నియోజకవర్గం ప్రత్యేక అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్‌డిఏ డాక్టర్ రాజ్యలక్ష్మి.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ బిల్డింగ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీ రాజ్ ను ఆదేశించారు. కాంట్రాక్టర్ పూర్తి నాణ్యతతో బిల్డింగ్ నిర్మాణం పనులు చేయాలనీ సూచించారు. సెంట్రల్ కిచెన్ ద్వారా మధ్యాహ్నం భోజనం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలకు భవిష్యత్తులో మండల మహిళా సమాఖ్య కమిటీలు సెంట్రల్ కిచెన్ నిర్వహణ, సప్లై బాధ్యతలు చూస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాదేవి, ఏపీఎం ఆంజనేయులు, ఎంఈఓ చంద్ర శేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ, సీసీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర-లింగాల: ఇప్పట్ల సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మెగా పిటిఎం 3.0 కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల పురోగతి, విద్యా ప్రణాళికలు, పాఠశాలలో అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు తల్లిదండ్రులకు వివరించారు. గురువులు-తల్లిదండ్రుల అనుసంధానం విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు కూడా భారీ సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. స్కూల్ సిబ్బంది నిర్వహణలో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు విశ్వనాథ రెడ్డి, రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ఉప సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, పంచాయతి కార్యదర్శి ఆనంద్ రావు, ఇప్పట్ల టీడీపీ నాయకుడు ఓబులరెడ్డి, రఫీ, స్కూల్ చైర్మన్ మరియు మహిళా పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేరెంట్ ప్రోగ్రాంలో పాల్గొన్న మండల నాయకులు

విశాలాంధ్ర-అట్లూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో మాజీ శాసనసభ్యులు కే.విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కె.రితీష్ రెడ్డి ఆదేశాలతో అట్లూరు జడ్పీ హైస్కూల్ నందు ఎంఈఓ విలియం రాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సర్పంచ్ ఎల్లమ్మ ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్ స్టూడెంట్ మీటింగులో పాల్గొన్న కూటమి నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యూనిట్ అధ్యక్షులు జయ కృష్ణారెడ్డి, మాజీ మండల తెలుగుదేశం అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బోవిల్ల సుధాకర్ రెడ్డి, బోవిల్ల నర్సారెడ్డి, డీలర్ తప్పెట గంగిరెడ్డి, ఈటె మస్తాయ్య, కొత్తచెరువు నీటి సంఘం అధ్యక్షులు శివరామిరెడ్డి, కస్తూర్బా స్కూల్ చైర్ పర్సన్ బైరగానిసుబ్బమ్మ, భైరగాని పరమేష్ యాదవ్, అట్లూరు కృష్ణయ్య, బిజెపి నాయకుడు వేణుగోపాల్, యూనిట్ అధ్యక్షులు అల్లం వెంకట సుబ్బయ్య, మట్టి ఈశ్వర్ రెడ్డి, కాసల టైలర్ అయ్యావారయ్య, దేవర వెంకటేష్, పొత్త పి.నరసింహ, బీసీ నాయకుడు వెంకటయ్య స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

విశాలాంధ్ర-కడప వైవీయూ: కడప నగరం సాయిపేటలోని 8వ వార్డు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన జాదూయీ పిఠారా, స్పోర్ట్స్ మెటీరియల్, టిఫిన్ లెర్నింగ్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులు తిలకించారు. అనంతరం విద్యార్థుల ప్రగతికి సంబంధించిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం స్మార్ట్ టీవీ ద్వారా లీప్ యాప్ ను తల్లిదండ్రులు డౌన్లోడ్ చేసుకుని విద్యార్థుల ప్రగతిని సెల్ ఫోన్ ద్వారా వీక్షించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఎస్ఎంసి చైర్ పర్సన్ రాధిక, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మెంబర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప జిల్లాపై చంద్రబాబు వివక్షత

- జిల్లా అభివృద్ధి పట్టించుకోకుండా అక్రమాల్లో వాటాల కోసం అరులు జాస్తున్న ఎమ్మెల్యేలు
- గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: 16 మాసాల ఎన్డీఏ పాలనలో కూటమికి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లా పై కక్ష సాధింపుతోనే జిల్లాకు ఎలాంటి కేటాయింపులు చేయడం లేదని అడగాల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా సమగ్ర సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఎల్.నాగసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పరుగెడుతోందని, నిధులు వరదల్లా వచ్చి పడుతున్నాయని చెబుతున్న చంద్రబాబు కడప జిల్లాలో సంస్థల ఏర్పాటు గాని, నిధుల కేటాయింపు గాని చేయకపోగా ఉన్న ఎంఎస్ఎం టెక్నాలజీ లాంటి సంస్థలను, కడప నగరపాలక సంస్థలో ఉన్న ఐఏఎస్ అధికారిని మార్చి జిల్లాపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంటే అడగాల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి గురించి ఆలోచన చేయడం మానేసి అడ్డగోలు సంపాదనపై దృష్టి సారించారని వారు ఆరోపించారు. 16 మాసాల ఎన్డీఏ పాలనలో మైదుకూరు జమ్మలమడుగు కమలాపురం కడప ముఖ్యమంత్రి పర్యటనల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేకపోయారన్నారు. పెండింగ్లో ఉన్న గాలేరు నగరి, తెలుగు గంగా,రాజోలి పంట కాలువల నిర్మాణం ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని చెప్పి అంచనా వేసి అధిష్టానానికి పంపిన అమలుకు నోచుకోలేదన్నారు. మహానాడు సందర్భంగా ఉక్కు ఫ్యాక్టరీ పై ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. యూనివర్సిటీలో అక్రమ నియామకాలపై చేసిన ఫిర్యాదులపై అతిగతి లేదన్నారు. కడప బెంగళూరు రైల్వే, కడప నగర సుందరీ కరణ, చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ పొద్దుటూరు పాలకేంద్రం హార్టికల్చర్ హబ్ ఆపెరల్ పార్క్ వంటి వాటిపై దాటవేత వైఖరి అవలంబిస్తోందన్నారు. ఉల్లి రైతులకు హెక్టార్కు 50,000 సహాయం, మొంతా తుఫాన్ దిత్వా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవడంలో గాని, ధరల పతనం వల్ల అరటి రైతుల ఆర్తనాదాలు అధినాయకత్వానికి చెవికెక్కడం లేదా అని ప్రశ్నించారు. ల్యాండ్ శ్యాండ్ మైన్ వైన్ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్న నేతలే అక్రమాలలో వాటా కోసం అరులు చస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. అక్రమ నియామకాలను అరికట్టడానికి చేతకాని ఎమ్మెల్యేలు తమకు కూడా అక్రమాలకు అవకాశం కల్పించాలని బేరసారాలాడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో పాలక ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, జిల్లా సమగ్ర అభివృద్ధిపె సమరశీల పోరాటాలకు సమయత్వం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఎన్ వెంకట్ శివ, ఎంవి సుబ్బారెడ్డి సి.సుబ్రహ్మణ్యం పి.చంద్రశేఖర్ ఎన్ విజయలక్ష్మి జి వేణుగోపాల్ కేసీబాదుల్లా పి.శ్రీరాములు గంగా సురేష్ జి మద్దిలేటి బాలఓబయ్య వెంకట రాముడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రబీ పంట బీమా నమోదు ప్రారంభం

డిసెంబర్ 15లోపు చెల్లింపులు పూర్తి చేయాలి: ఏవో రమేష్

విశాలాంధ్ర-లింగాల: రబీ 2025-26 సీజన్‌కు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులు పంట బీమా పొందేందుకు ప్రీమియం తప్పనిసరిగా చెల్లించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ సూచించారు. మండల పరిధిలోని ఇప్పట్ల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి వల్లి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, రైతులు మూడు మార్గాల్లో బీమా ప్రీమియం చెల్లించవచ్చని తెలిపారు. బ్యాంకుల్లో రుణ పునరుద్ధరణ సమయంలోనే ప్రీమియం చెల్లించడం, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నమోదు చేసుకోవడం లేదా రైతులు స్వయంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా బీమా పొందవచ్చని వివరించారు. బీమా చెల్లింపుకు వెళ్లే రైతులు 1బీ, ఆధార్, బ్యాంకు ఖాతా ప్రతులు, మొబైల్ నంబర్, కౌలు రైతులు అయితే సీసీఆర్సీ కార్డు, పంట ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. దిగుబడి ఆధారిత పంట బీమా కింద పంటల వారీగా రైతులు చెల్లించాల్సిన ప్రీమియం కూడా రమేష్ వెల్లడించారు. వరికి 630/-, సెనగకు 480/-, వేరుసెనగకు 480/-, జొన్నకు 315/-, మినుములకు 285/-, పెసలకు 270/-, నువ్వులకు 180/-, ప్రొద్దుతిరుగుడు పంటకు 300/- ప్రతి ఎకరాకు రైతు వాటాగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని పంటలకు డిసెంబర్ 15వ తేదీలోపు, వరి పంటకు మాత్రం డిసెంబర్ 31వ తేదీ లోపు బీమా ప్రీమియం చెల్లించాలని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకట రాములు, వీరశేఖర్




విశాలాంధ్ర-గోపవరం: బద్వేల్ పట్టణంలోని జేవీ భవన్ నందు చేతి వృత్తిదారుల జిల్లా నాయకురాలు వి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగిన చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఇదివరకే గొర్రెల పెంపక దారుల సంఘంలో పనిచేస్తున్న పులివెందుల ప్రాంతానికి చెందిన బి వెంకటరాముల ను జిల్లా అధ్యక్షులుగా ,ఇదివరకే చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బాధ్యతలు నిర్వహిస్తున్న బద్వేల్ ప్రాంతానికి చెందిన వి వీరశేఖర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు వారు మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో నైపుణ్యంతో సమాజానికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారులు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల సాంప్రదాయ చేతి వృత్తి దారులు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ లేక చేతి వృత్తిదారులు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. చేతి వృత్తి దారులందరూ తమ సొంత కాళ్లపై నిలబడి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఐక్యమై ఉధృతమైన పోరాటాలు చేయడం ద్వారానే తమ సమస్యలను పరిష్కరించుకోగలరని అన్నారు. తమపై నమ్మకం ఉంచి జిల్లా సభ్యులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్రకి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా సహాయ కార్యదర్శులుగా కోడూరు కేశవ, పొంగూరు నాగరాజు భాష (బద్వేలు)ఉపాధ్యక్షులుగా వడ్ల భాగ్యలక్ష్మి (కడప) వెంకటేష్ కోశాధికారిగా సంజీవ రాయుడు కమిటీసభ్యులుగా సుబ్బరాయుడు రంగాచారి వెంకటేష్ సుబ్బయ్య లక్ష్మి కృష్ణవేణి రాధాకృష్ణ, బాలయ్య కొండయ్యలు ఎన్నుకున్నారు.

తల్లిదండ్రులకు బిడ్డల భవిష్యత్తే ప్రధానం

ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-నందలూరు: తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ బిడ్డల భవిష్యత్తు గురించే ఆలోచిస్తుంటారని, బిడ్డల భవిష్యత్తు కన్నా వారికి మరేదీ ప్రధానం కాదని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల భావి జీవితానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందని, బిడ్డలు ఏ విధంగా విద్యను అభ్యసిస్తున్నారో తెలుసుకొని వారి ఉన్నతికై ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు పాటుపడాలని వారు కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసిల్దార్ అమరేశ్వరి, జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వరి, మౌనిక, సర్పంచ్ మోడపోతుల రాము, మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగసుబ్బయ్య, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, తుమ్మల శ్రీధర్ గౌడ్, ఓట్స్ శ్రీనివాసులు,గుణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-కడప: నేషనల్ మెడికల్ కౌన్సిల్ మరియు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆదేశాల మేరకు వైద్య విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడానికి (ఈజ్) అనే ఎమోషనల్ అసెస్మెంట్ ఇన్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్ అనే అంశం మీద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల విద్యార్థుల్లో కనిపిస్తున్న ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలు ఆత్మహత్యాప్రవృత్తులకు దారి తీస్తున్న నేపథ్యంలో, కడప గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల మానసిక స్థితి, భావోద్వేగాలు, విద్యా ఒత్తిడి ప్రభావం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బెంగళూరు నుంచి వచ్చిన డా. నెల్సన్ వినోద్ మోసెస్ ప్రధాన వక్తగా పాల్గొని, మెడికల్ చదివే యువత ఎక్కువ సమయం అకడెమిక్ ఒత్తిడిలో గడపడం వల్ల వారి భావోద్వేగ సహనశక్తి దెబ్బతింటుందని, అలాంటి పరిస్థితుల్లో చిన్న సమస్యలు కూడా పెద్దవిగా అనిపించవచ్చని వివరించారు. విద్యార్థులు తమ భావోద్వేగాలను అణచివేయకుండా ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు లేదా నిపుణులతో పంచుకుంటే సమస్యల పరిష్కారం త్వరగా లభిస్తుందని సూచించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. జమున, వైస్ ప్రిన్సిపాల్ డా. కళ్యాణి, సైకియాట్రీక్ విభాగాధిపతి డా. వెంకట రాముడు, డా. అనిల్ కుమార్, క్లినికల్ సైకాలజిస్టు డా. లక్ష్మీనారాయణ, డా. సుభద్ర, డా. చరిత, డా. మేఘన తదితరులు హాజరయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంబిబిఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. విద్యార్థుల్లో సాధారణంగా కనిపించే ఒత్తిడి లక్షణాలు, ఎమోషనల్ అసెస్మెంట్ పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలను ముందుగానే గుర్తించే సూచికలు, ప్రమాదంలో ఉన్న విద్యార్థులకు క్లాస్‌మేట్స్ ఎలా సహాయం చేయాలి, కాలేజ్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న కౌన్సెలింగ్ సదుపాయాల గురించి నిపుణులు వివరించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

విశాలాంధ్ర-సుండుపల్లె: ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులకు ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు వస్తాయని ప్రకృతి వ్యవసాయ అనుసంధానకర్త అనూష తెలిపారు. మండల పరిధిలోని పెద్దినేని కాలువ పంచాయతీ ఈడిగపల్లెలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామస్తులతో కలిసి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలంటే ప్రకృతి వ్యవసాయం తప్పని సరిగా చేయాలని తెలిపారు. సమాజంలో అనేక రకాల రసాయనాలతో కూడిన పంటలు, కూరగాయలు, పండ్లు పండిస్తున్నారని, రసాయనిక ఎరువులతో పండించిన పంటలను కూరగాయలను పండ్లను తినడం వలన అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు ఇంటి ప్రాంగణంలో పెరట్లో వేసిన కూరగాయ తోటలను పరిశీలించారు. ముఖ్యంగా రైతులు వేరుశనగ సాగు చేసేటప్పుడు ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించాలని వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పావని, జనసేన నాయకులు రామ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-రాజంపేట: కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పార్టీ బాగుంటే కార్యకర్తలు బాగుంటారు. కోటి మంది సభ్యులను చేర్చిన సత్తాగల నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులతో తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 2029 కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారం రావడానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని చమర్తి జగన్ మోహన్ రాజుగారు పిలుపునిచ్చారు. ఎంతటి నాయకులైన పార్టీ క్రమశిక్షణ దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని చమర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇన్చార్జి పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర-సుండుపల్లె: రామాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తోటి మాలపల్లి గ్రామస్తులు దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. టిటిడి శ్రీవాణి భజన మండపం పథకం కింద నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. సుండుపల్లి పర్యటన సందర్భంగా వచ్చిన జిల్లా అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ ఆలయ ప్రాంగణాన్ని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. నిధులు మంజూరు కొరకు పై అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ, పాల రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విశిష్ట హిందూ మహిళా సమ్మేళనము

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట పట్టణంలోని జౌళీ బజారులో గల శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శనివారం సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు 'మహిళా సమ్మేళనం నిర్వహింపబడుతుందని సరస్వతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయురాలు కోడూరు గౌరీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, యువతులతో కౌటుంబిక, నైతిక విలువలను పెంపొందించుట, పర్యావరణ పరిరక్షణ, పిల్లల పెంపకంలోను, భారతీయ సంస్కృతి సాంప్రదాయములు పట్ల నిష'ను, అవగాహనను భగవద్గీత ఆధారంగా పెంచుట మొదలుగా గల అంశములను గురించి విద్యావేత్తలగు మహిళల సందేశములు ఈ సమావేశంలో ఉంటాయన్నారు. భావితరాలను ఆదర్శంగా తీర్చిదిద్దుట కొరకు దేశవ్యాప్తంగా దాదాపు 35 వేల పాఠశాలను నిర్వహిస్తున్న "విద్యా భారతి అఖిలభారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీ" వారి మార్గదర్శకంలో దేశవ్యాప్తంగా నిర్వహింపబడుతున్న మహిళా సమ్మేళనాలలో భాగంగా మన రాజంపేటలో కూడా ఈ మహిళా సమ్మేళనను నేడు జరుపబడుతోందన్నారు. ఆసక్తిగల మహిళలందరికీ ప్రవేశం ఉంటుందని తెలిపారు.

భావితరాల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: భావితరాల భవిష్యత్తు కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ రవీంద్ర నాయక్ మండల ఎంపీపీ రాజమ్మ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో పేరెంట్స్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ చదువు గొప్పతనం, మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ ద్వారా కలిగే లాభాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల కోసం చేస్తున్న కృషి తదితర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. పీటీమ్ కాన్సెప్ట్, ప్రైవేటు స్కూళ్లలో ఉండేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టి, తల్లిదండ్రులకు తమ బిడ్డ చదువుల పురోగతిని టీచర్ల నుంచి తెలుసుకునే అవకాశం కల్పించారని గుర్తు చేసారు. విద్యాశాఖలో మార్పు అంటే కేవలం స్కూళ్లకు రంగులు వేయడం కాదని,విద్యా ప్రమాణాలు పెంచడమే ముఖ్యమని ప్రణాళికాబద్ధంగా మంత్రి లోకేష్ పని చేసుకుంటూ వస్తున్నారని కొనియాడారు.ముందుగా డీఎస్సీ నిర్వహించి టీచర్లను అందుబాటులోకి తీసుకురావడం, స్కూళ్లలో సౌకర్యాలను మెరుగుపరచడం వంటి చర్యలు కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయవరం ప్రధానోపా ధ్యాయులు అమృనాయక్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు శివారెడ్డి, రామనాథరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కల్పన, సీనియర్ నాయకులు రామా శ్రీనివాస్, వీర మహిళ రెడ్డి రాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారికి వైద్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడారని ఏటిగడ్డ రాచపల్లికి చెందిన మహిళ వరలక్ష్మి కుటుంబీకులు తెలిపారు.ఐదు రోజుల పురిటి బిడ్డ ఇన్‌ఫెక్షన్ కారణంగా అపస్మారక స్థితిలో ఉండడంతో సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు వైద్యులు మెరుగైన వైద్యం అందించారు. వెంటనే తిరుపతి తీసుకెళ్లాలని సూచించారు. తిరుపతికి తీసుకెళ్లి 12 రోజులు ఐసీయూలో ఉంచి బిడ్డను కాపాడుకోవడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం డాక్టర్ దిలీప్ గుప్తా, డాక్టర్ ఫరహనా మరియు వైద్య సిబ్బందినీ కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందరేగా వైద్యులు మాట్లాడుతూ సుండుపల్లెలో పురిటి పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాము. మారుమూల మండలం పెద్ద మండలం కావడంతో చిన్నపిల్లల వైద్యాధికారినీ నియమించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో పెరగాలి: ఎంఈఓ

విశాలాంధ్ర-రామాపురం: నీలకంఠరావుపేట జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంయిు రామకృష్ణుడు హాజరయ్యారు. మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరగాలని తల్లిదండ్రులకు ఎంత బాధ్యత ఉందో ఉపాధ్యాయులకు కూడా అదే బాధ్యత మెలగాలని పిల్లలు ఎలా చదువుతున్నారు ఏం చేస్తున్నారు అని తల్లిదండ్రులు శ్రద్ధగా చూసుకోవాలని హాలో పిల్లను శ్రద్ధగా చదివించాలి మంచి ఫలితాలను తెచ్చుకోవాలని పిల్లలకు ఆయన సూచించారు నీలకంఠరావుపేట స్కూల్ హెచ్ఎం వనజరెడ్డి మాట్లాడుతూ పిల్లల పట్ల జాగ్రత్తగా వహించాలని మంచిగా చూసుకోవాలని మీ పిల్లల్లాగే చూసుకోవాలని మంచి చదువు చెప్పించి వాళ్లను ఉన్నత శిఖరాలకు పంపాలని టీచర్లకు కోరారు పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు నీలకంఠపేట ఉపసర్పంచ్ మహబూబ్ బాషా మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్ నందు ప్రైవేట్ స్కూలు కంటే అత్యధిక మెరుగైన వసతులను కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని పిల్లలు చదును చేసుకొని బాగా చదువుకొని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించి మా గ్రామనికి మంచి పేరు తేవాలని ఆయన తెలిపారు వైఎస్ఆర్సిపి నాయకుడు అయుబ్ ఖాన్ మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాట్లు పోకుండా తల్లిదండ్రులుఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆయన పిల్లలకు తెలిపారుఉపాధ్యాయులను గౌరవించి మంచి చదువులు చదువుకొని ఉపాధ్యాయులకు అట్లు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన పిల్లలకు తెలిపారు. మోడల్ స్కూల్ నందు పేరెంట్స్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి పాల్గొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ అనుపమ ఏవో నాగమణి టిడిపి నాయకుడు పెంచల్ రెడ్డి నియాజ్ వీఆర్వో ఉపాధ్యాయులు సహదేవ రెడ్డి వెంకట్రామ రాజు క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయాలకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర-రామాపురం: అన్నమయ్య జిల్లా పరిధిలోని శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో 31 దేవాలయాలకు కొత్తగా ప్రతిపాదనలు పంపుతున్నట్లు అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ అడపలమాలపల్లి లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కొత్తగా శ్రీ వాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో 31 దేవాలయాలకు పదిపాదనలు. అలాగే 36 దేవాలయాలకు సంబంధించి ధూప దీప నైవేద్యం కింద ఆలయాల పూజారులకు నెలకు పదివేల రూపాయలు చొప్పున మంజూరు అయినట్టు అయన అన్నారు. అడపల మాలపల్లి లో శ్రీ సీతారామ దేవాలయానికి కొత్తగా ప్రతిపాదనకు సంబంధించి పాత ఆలయాన్ని పరిశీలించి కొత్త ఆలయానికి నిర్మాణానికి పత్రాలను ఆయన స్వీకరించామన్నారు. అనంతరం లక్కిరెడ్డిపల్లి మండలం లోని దిన్నిపాడు. గాలివీడు. సుండుపల్లె మండలంలో పలు ఆలయాలును సందర్శించి పరిశీలించామన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె రవితేజ. అడపల రమేష్ బాబు అడపల చంద్రశేఖర్. సింపిరి చిట్టీ. గంగన్నపల్లి రమణమూర్తి. పెట్లు కదిరయ్య. శ్రీరాములు. మురహరి. రామాంజనేయులు ప్రభావతి. రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాజంపేట: ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెదేపా పార్లమెంట్ అధ్యక్షు లు, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. శుక్రవారం రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చమర్తి స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుతీరిన నాటి నుంచి ప్రజా దర్బార్ పేరిట ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పెద్దపీట వేస్తున్నారని, అంతేకాకుండా ప్రజా దర్బార్ ప్రజల తక్షణ పరిష్కారం చూపే విధంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సొసైటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీ.వి. సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల బంగారు భవిష్యత్తు ఉపాధ్యాయులతోనే

విశాలాంధ్ర-రాజంపేట: పిల్లలు భవిష్యత్తు బంగారు బాటలో నడవాలంటే ఉపాధ్యాయుల తోనే సాధ్యమని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాజంపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోతుకుంట రమేష్ నాయుడు రాజంపేట తాసిల్దార్ పీరు మున్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రభుత్వ నిర్ణయంలో ఇది ఒక మంచి శుభపరిణామం అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, పాఠశాల పరిసరాలు ఎలా ఉన్నాయి,తరగతి గదులు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చక్కగా వివరిస్తున్నారా లేదా పాఠశాల పరిశుభ్రత వీటన్నిటి పైన అవగాహన వస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు తెలుసుకొని పిల్లల పట్ల ప్రేమతో మెలగాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాన బాధ్యత పిల్లల పట్ల తీసుకోవాలని, పాఠశాలలో ఉన్నంతసేపు ఉపాధ్యాయులు పిల్లల పట్ల మంచి ద ృక్పథంతో ఒక పాసిటివ్ మూమెంట్తో పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రేమతో వ్యవహరించాలని, చర్యానికి దూరంగా ఉండేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల లేదని వారన్నారు. మన గర్ల్స్ హై స్కూల్ పీఎం శ్రీ కార్యక్రమానికి ఎంపి కావడం చాలా శుభ పరిణామం అని, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మార్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో భాగంగా నన్ను గర్ల్స్ హైస్కూల్ కు అధికారిగా నన్ను నియమించడంతో తరచూ నేనిక్కడికొచ్చి పిల్లలను పరిశీలించడం జరుగుతుందన్నారు. వెనుకబాటు గురైన పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు బడికి సక్రమంగా వచ్చేటట్టు చూడాలని, ఎక్కువమంది ఆబ్సెంట్ అవుతున్నా కారణంగా పిల్లలు చదువులో వెనుకబాటు అవుతున్నారని, కావున దీని ద ృష్టిలో పెట్టుకొని పిల్లలందరినీ కూడా తల్లిదండ్రులు ప్రతిరోజు బడికి పంపితే ఉపాధ్యాయులు మంచి విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు జయలక్ష్మి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు లతా, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రమణ, రమణయ్య, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

తల్లిదండ్రుల సమావేశంలో మరుగు దొడ్ల నిర్మాణంపై ఆందోళన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె మండలం మాలేపాడు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో మరుగదొడ్ల సమస్యను తీవ్రంగా ప్రస్తావించారు. పాఠశాలలో సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, "మా పిల్లలు, ముఖ్యంగా అమ్మాయిలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా తల్లిదండ్రుల అభిప్రాయాలను సమర్థిస్తూ, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత కోసం మరుగుదొడ్ల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకొని పాఠశాలలో శుచీకరణ సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సీ చైర్మెన్ జి.భార్గవి, వైస్ చైర్మెన్ పుర్రా ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-గుర్రంకొండ: ప్రభుత్వం ప్రతిసాత్మకంగా నిర్వహిస్తున్న పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ఉర్దూ పాఠశాల తెలుగు జడ్పీ హైస్కూల్ నందు గుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లను అమర్చు కోవాలని అలాగే విద్య క్రీడల మరియు క్రమశిక్షణ సమాజంలో మెలిగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలను సద్వినం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు

విశాలాంధ్ర -బి.కొత్తకోట : నగర పంచాయతీ లోని ఆలేటి పల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేఘ పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. కావున ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రమశిక్షణగా మెదగాలని అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర దేశ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తారు అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి చదివి ఉన్నత స్థా నాలకు పోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బాయి గడ్డ శివరామిరెడ్డి తలారి ఉత్తన్న శశి నాగమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

పండగలా మెగా పీటీఎం 3.0

విశాలాంధ్ర-సంబేపల్లె: పండగ వాతావరణంలో మెగా పిటిఎం 3.0 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామ అధ్యక్షుడు బాలినేని మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని నారాయణరెడ్డిపల్లి గ్రామం యర్రగుంట్ల సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రభావితం చేసే టీచర్స్, పేరెంట్స్ మధ్య సమన్వయం కోసమే మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ అని, దీనివలన సత్సంబంధాలు మెరుగు పరుచుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి స్కూల్ కమిటీ చైర్మన్ శానంపల్లి శ్రీనివాసులు నాయుడు, వైస్ చైర్మన్ ఖాదర్ భాష అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనంద్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలం రామాపురం గ్రామం గంగిరెడ్డి గారి పల్లి నందు దళిత సామాజిక వర్గానికి చెందిన సుండుపల్లి ఆనంద గారు(48) మరణించారు వైసిపి పార్టీ కార్యకర్తగా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం విశేషంగా శ్రమించారు, వీరు రెండు సంవత్సరాలుగా కిడ్నీలు ఫెయిల్ అయ్యి ట్రీట్మెంట్ తీసుకుంటూ అకాల మరణం పొందారు, వీరి మృతి పట్ల వై.యస్.ఆర్. పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది వీరి భౌతికాయానికి మాజీ శాసన సభ్యులు గౌరవ చింతల రామచంద్రారెడ్డి ఘన నివాళులు అర్పించి శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వీరి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎల్వి రమణ నీళ్ల భాస్కర్ పేదలు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటుతో భవిష్యత్ తరాలకు

ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి

థాంక్యూ సీఎం సభలో ఎమ్మెల్యే షాజహాన్ వెల్లడి..

విశాలాంధ్ర-మదనపల్లె:: మదనపల్లి జిల్లా ఏర్పాటుతో భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే షాజహాన్ తెలిపారు. కొండామరిపల్లి పంచాయతీ ఇసుక నూతపల్లిలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జయరాం యాదవ్ ఆధ్వర్యంలో థాంక్యు సీఎం సార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ భాషకు స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే షాజహాన్ భాష పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి ప్రాంతానికి వంద సంవత్సరాలు మునిపే జిల్లా రావాల్సి ఉండేదని గత పాలకుల చేసిన తప్పుల వల్లనే మనకు జిల్లా రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మదనపల్లిను జిల్లాగా ప్రకటించడం మన ప్రాంత ప్రజలు చిరస్థాయిగా గుర్తు పెట్టుకోవాల్సిన విషయమని తెలిపారు. జిల్లా ఏర్పాటుతో మౌలిక వసతులు మెరుగుపడతాయని, ఉద్యోగ కల్పన అవకాశాలు పెరిగి నిరుద్యోగులకు మంచి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో మనకు జిల్లా ఏర్పాటు అయ్యిందని అన్నారు.. థాంక్యూ సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున ఎమ్మెల్యే షాజహాన్ భాష నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్సుర్, జయరాం యాదవ్, వెంకటరమణ యాదవ్, కృష్ణమూర్తి, రెడ్డప్ప, జాఫరున్నిస, రజిని, నవీన్ చౌదరి, ఎస్ఎం రఫీ, ఎస్సార్ షంషీర్, మల్లికార్జున నాయుడు, జెసిబి వేణు, చిప్పిలి గురునాథ్ యాదవ్, పెద్ద సంఖ్యలో మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థికి లక్ష ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: పదవ తరగతి పరీక్షలలో మండల స్థాయి ప్రతిభ కనబరిచి మార్కులు సాధించిన విద్యార్థికి లక్ష రూపాయలు ప్రోత్సాహక బహుమతి ఆర్థిక సాయం అందిస్తానని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివ కుమారి అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలల పాఠశాల చైర్మన్ పి భార్గవి అధ్యక్షతన మెగా పిటిఎం 3.0 సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా తాసిల్దార్ శ్రీ రామ్ నాయక్, ఎంపీడీవో ప్రతాపరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నారాయణ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రభావితం చేసే టీచర్స్ మరియు పేరెంట్స్ మధ్య సమన్వయం కోసమే మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ సత్సంబంధాలు మెరుగుపరిచేందుకు మెగా సమావేశం దోహదపడుతుందని ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి అన్నాడు. ఎంఈఓ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం పెట్టిందన్నాడు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత ఇంటి వద్ద మొబైల్ ఫోన్లు లాప్టాప్ లో వినియోగం మాన్పించాలని తాసిల్దార్ శ్రీరాములు నాయక్ తల్లిదండ్రులను కోరాడు. ఉదయం ఐదు గంటలకి నిద్ర లేవాలని నిద్ర లేచిన వెంటనే చదువుపై ఏకాగ్రత చూపాలన్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఈశ్వరప్ప, సుధాకర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-పీలేరు: చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ సమావేశం సందర్భంగా చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మరియు నూతన భవన నిర్మాణ దాత ప్రముఖ పారిశ్రామికవేత్త దశరథరెడ్డి అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి మరియు జిల్లా రీజనల్ ఇన్స్పెక్షన్ అధికారి ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల అభివృద్ధి

విశాలాంధ్ర- రామసముద్రం: విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం తోనే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు హేమలత ఆంజనేయులు తెలిపారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం రామసముద్రం మండలంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉత్సాహంగా జరిగింది కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ నాయుడు చిట్టిబాబు చలపతి రమేష్ బాబు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునుస్వామి నాయక్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ లు కృష్ణప్ప బాలాజీ చాంద్ బాషా భువనేశ్వర్ రెడ్డి శంకర గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులు వేగవంతం

విశాలాంధ్ర - పీలేరు : అన్నమయ్య జిల్లాలోని పీలేరు పట్టణంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కుంగుబాటుకు లోనవుతున్న నేపథ్యంలో, అర్బన్ సీఐ యుగంధర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల్లో జాప్యం జరగకూడదని కాంట్రాక్టర్‌కు కఠిన హెచ్చరికలు జారీ చేయడంతో, వెంటనే సర్వీస్ రోడ్ పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు మీదుగా ప్రతి రోజు ప్రయాణిస్తున్న ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రస్తుతం పనులు ప్రగతి పథంలో కొనసాగుతున్నాయి.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో

ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల పాత్ర కీలకం-ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పీలేరు : సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన విద్యను బోధించడం,విద్యార్థులను బాధ్యతాయుత మైన పౌరులుగా తీర్చిదిద్దడం, జీవిత నైపుణ్యాలు, ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని సమర్థవంతంగా జీవించడానికి అవసరమైన విద్య విజయాన్ని అందించడం వారి భవిష్యత్తును నిర్ణయించడంలో ఉపాధ్యాయులు,తల్లి తండ్రుల పాత్ర కీలకమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా : పీలేరు పట్టణం కోటపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోమెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలు, ఉపాధ్యాయుల బాధ్యత, ప్రభుత్వ సంకల్పంతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల ప్రక్షాళన కోసం తాను చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చాయని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ తల్లికి వందనం పేరుతో వారి తల్లుల ఖాతాల్లో 15 వేల రూపాయలు జమ చేయడం, విద్యార్థి మిత్ర లాంటి సంక్షేమ పథకాలతో పిల్లలు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి చూపుతున్నారని అన్నారు.విద్యార్థులతో కలిసి ఆయన సహా పంక్తి భోజనం చేశారు. భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా పురోగతి, వారి క్రమశిక్షణ, విద్యారంగంలో పారదర్శకత, తల్లిదండ్రుల భాగ స్వామ్యాన్ని పెంపొం దించడం కోసం, ప్రతి పాఠశాలలో నిర్దిష్ట పద్ధతిలో నిర్వహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టడం జరిగిందని, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకొని,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎటు చూసినా చెత్త.. చెత్తే!

విశాలాంధ్ర-కడప: నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) రిమ్స్ ఆవరణంలో ఎక్కడ చూసినా చెత్త చెత్తగానే పేరుకుపోతోంది. ఐపి, ఓపి విభాగాలలో శానిటేషన్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు వార్డులలో సేకరించిన చెత్తను తీసుకొని వచ్చి కుప్పగా జిజిహెచ్ రిమ్స్ ఆవరణంలోనే వేస్తున్నారు. ఒకవైపు కార్మికులు, సూపర్వైజర్లు చెత్తను సేకరించి కంపోస్ట్ యాడ్‌కు తరలించకుండా రోజుల తరబడి అలాగే ఉంచి పేరుకుపోయేలా చేస్తున్నారు. ఆ చెత్త కుప్ప వద్ద కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు ఈ వ్యవహారంపై పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..

● కనపర్తి గ్రామ ప్రజల ఆందోళన

విశాలాంధ్ర-చెన్నూరు: చెన్నూరు మండలంలోని కనపర్తి గ్రామంలో మంగళ వీధిలో ఎన్నో ఏళ్లుగా కరెంటు స్తంభాలు శిధిలా వ్యవస్థకు చేరాయి. తద్వారా ఏ సమయంలో కరెంటు స్తంభాలు కూలుతాయోనని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలుతున్న కరెంటు స్తంభాల గురించి పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన ఫలితం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరో అనే వారు ప్రశ్నిస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి కూలుతున్న స్తంభాలను మార్చి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని కనపర్తి ప్రజలు కోరుతున్నారు.

గుండె పోటుతో యువకుడు మృతి

విశాలాంధ్ర-మైదుకూరు: పట్టణంలోని నంద్యాల రోడ్డులో నివాసం ఉంటున్న కశెట్టి సాయి చంద్ర 27 సంవత్సరాలు అనే అయ్యప్ప భక్తుడు శబరిమల అయ్యప్ప స్వామి మాల ధారణ ముగించుకొని తిరుగు ప్రయాణం చేస్తుండగా గుండె నొప్పి రావడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం శబరిమలైలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే సమీపంలోని తిరువన్నమలై మెడికల్ హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించినా ఫలితం లేకపోయిందని వారు వివరించారు. పాతికేళ్లకే తన కన్న కొడుకు తనువు చాలించడంతో బాధతో తల్లిదండ్రులతో పాటు ఇరుగు పొరుగు ప్రజలు కన్నీరు మున్నీరై శోక సముద్రంలో మునిగిపోయారు.

విద్య విలువలు తెలిసినా...

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: మంత్రి నారా లోకేష్ బాబు విద్య విలువలు తెలిసిన మంత్రి కాబట్టి ఆయన మేధస్సు ద్వారా విద్యార్థుల భవిష్యత్తు భావితరాలకు దిక్సూచి కావాలని గొప్ప ఆలోచనతో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశాన్ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్బాషా తెలిపారు. మార్కెట్ నందు గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పేరెంట్ టీచర్స్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పరిశీలకులు శ్రీనివాస్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ బర్కత్ హెడ్మాస్టర్ షరీఫ్ మజీద్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్

విశాలాంధ్ర-మైలవరం: మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా ఉన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసించాలని సూచించారు. ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. పిల్లలకు మొబైల్ ఫోను అవసరమయ్యేంత సేపు మాత్రమే ఇవ్వాలని లేదంటే అనర్థాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. పాఠశాల అధ్యక్షురాలు ప్రియ జ్యోతి మోడీ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు వేయడం హర్షనీయమని తల్లిదండ్రులను అభినందించారు.

ఆదమరిస్తే ఆస్పత్రికే..!

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్- కడప ప్రధాన రహదారి అట్లూరు ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి బద్వేల్ వరకు ప్రధాన రహదారి గోతుల మయంగా ఉండడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు రాత్రి సమయాలలో రోడ్లపై పెద్ద పెద్ద గొయ్యిలు ఉండడంతో ఆ గోతులలో ద్విచక్ర వాహనం పడడం వల్ల అదుపుతప్పి గాయాల పాలై ఆసుపత్రికి చేరిన సంఘటనలు చాలా ఉన్నాయి. కుంభగిరి సమీపాన గంగాన గరం చెరువు, రాజు పాలెం కవ్వా సెంటర్, రాజుపాలెం చెరువు మలుపు, వెంకటశెట్టిపల్లి, కొంగరవీడు, బైనపల్లి, బద్వేల్ బాకరాపేట దగ్గరలో ఏర్పడిన భారీ గొయ్యిలు ప్రమాదానికి దారి తీసే పరిణామం ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. రాత్రి వేళలో ఫారెస్ట్ చెక్‌పోస్ట్ గేటు వేసే సమయంలో వాహనదారులు గేటు పడితే ఎక్కడ తమ సమయం వృధా అయిపోతుందని కంగారులో వాహనాలను వేగంగా నడుపుతున్నారు. అదే సందర్భంలో వాహనం గనుక ఆ గొయ్యిలో పడితే ఇక వాహనదారుడు కచ్చితంగా ఆసుపత్రి పాలు కావాల్సిందే. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లపై ఉన్న భారీ గుంతలను పూడ్చి మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-ముద్దనూరు: ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి ఇంఛార్జి భూపేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజుగురువాయపల్లె గ్రామంలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు మెరుగైన విద్య అందించుట కొరకు మెగా పేరెంట్స్ మీటింగ్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, ఈ సమావేశంలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, ప్రవర్తన ఎలా ఉంది అని తెలుసుకునేందుకు ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు చర్చించుకొనుటకు మంచి అవకాశం అన్నారు. ప్రతి విద్యార్థికి కార్పోరేట్ కంటే మంచి వసతులు కలిగి,మంచి వాతావరణం విశాలమైన భవనాలు సదుపాయాలు కలిగి విద్యను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. దూర ప్రాంతాలనుండి వచ్చేందుకు రవాణా సౌకర్యం సరిగా లేదు అని సంబంధిత ఉన్నతాధికారులు గాని లేదా ప్రజా ప్రతి నిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి రవాణా సౌకర్యం కల్పించేలా చూడాలని వినతి పత్రంను భూపేష్ రెడ్డికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందించారు. సర్పంచ్ రాజుల రాజేశ్వరమ్మ, ఏఓ వెంకట క్రిష్ణారెడ్డి, చింతా శివ రామిరెడ్డి, రాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తలిదండ్రులు, పాల్గొన్నారు.

బిడ్డల భవిష్యత్తే తల్లిదండ్రుల ప్రధాన లక్ష్యం: ఎంపిటిసి, సర్పంచ్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో బిడ్డల భవిష్యత్తే తల్లిదండ్రుల ప్రధాన లక్ష్యం అని ఎంపిటిసి బండారు మల్లిఖార్జున, సర్పంచ్ కస్సెట్టి సుబ్రమణ్యం, పంజం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతరాజుపేట జెడ్పి హైస్కూల్‌లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. బాగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.పిల్లలు విద్యను ఏవిధంగా అభ్యసిస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.మన హైస్కూల్ ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తి గత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు లలిత కుమారి, తెలుగు మాష్టారు వి సుబ్రమణ్యం రెడ్డి, పిడి సుదర్శన్ రెడ్డి, హిందీ కుమార్, వెంకటరెడ్డి, సంజన, రత్నం, మాధవరావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: కడప నగరంలోని గాంధీనగర్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. పిల్లల పాటలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాధవి బహుమతులు అందజేసి, వారిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. ఎంఈఓ, హెడ్మాస్టర్, స్కూల్ చైర్మన్ అనురాధ, పేరెంట్స్ కమిటీ సభ్యులు, కడప నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉస్మాన్, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు లోమడ చంద్రమోహన్ రెడ్డి, పాలకొండరాయస్వామి టెంపుల్ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, 19వ డివిజన్ ఇంచార్జి రాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యాభ్యాసం నుండి విద్యార్థులు ఎదగాలి

- చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-చిట్వేలి: ప్రాథమిక విద్య పిల్లలకు ముఖ్యమని ఇప్పటినుండే విద్యపట్ల పూర్తి అవగాహన విద్యార్థుల్లో కలిగినప్పుడు వారి ఎదుగుదలకు సాధ్యపడుతుందని చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వెల్లడించారు. శుక్రవారం, చిట్వేలి నడిబొడ్డున ఉన్న ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న 3.0 కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పక్కనే ఉన్న మానసిక పిల్లలను కూడా వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అన్ని విధానాలను పిల్లలకు ఆట వస్తువులు కూడా సమకూర్చడం మంచిదన్నారు. విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి కూడా ప్రాథమిక విద్యాభ్యాసం నుండి విద్యార్థులు అలవర్చుకోవడం మంచిదన్నారు. అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

అహోబిలాపురంలో మెగా పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని అహోబిలపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా వార్డు కౌన్సిలర్ పద్మావతి, ఎంఈవో రామానాయుడులు పాల్గొన్నారు. విద్యా ఆవశ్యత గురించి వారు విలువైన సందేశం అందించారు. ప్రధానోపాధ్యాయురాలు హేమాదేవి, ఎస్ఎంసి చైర్మన్ లావణ్య, వైస్ చైర్మన్ నవీన, సిఆర్ఎంటిలు సావిత్రి, రామ్మోహన్‌రెడ్డి, ఉమ, ఓబులేసు, ఉపాధ్యాయులు వెంకటనాథ్‌రెడ్డి, శశికళ, ఉష, ప్రమీల, సౌజన్య పాల్గొన్నారు.

పంటల సాగులో సింహభాగం రెడ్లదే

- ఆర్‌సిడిఎస్ జాతీయ అధ్యక్షులు సురేంద్రనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పంటల సాగులో సింహభాగం రెడ్డేదేనని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంటు సొసైటీ జాతీయ అధ్యక్షులు యర్రంరెడ్డి సురేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉద్యాన పంటలతో పాటు ఆహార ధాన్యాల తదితర పంటలను సాగుచేయడంలో రెడ్లే అధికంగా ఉన్నారన్నారు. ఇటువంటి ప్రధాన పంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కనీస మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుని విలవిలలాడుతున్నారన్నారు. రైతులను దెబ్బతీస్తే ఆటోమేటిక్‌గా రాజకీయంగా బలపడవచ్చనేది చంద్రబాబు దురాలోచన అన్నారు ఒక వైపు పంటకు కనీస మద్దతు ధర కల్పించకుండా దళారుల ద్వారా రూపాయి, అర్ధరూపాయికి కేజీల లెక్కన పంటలను కొనుగోలు చేసున్నారని వాపోయారు. వారు నిర్మించిన హెరిటేజ్‌ఫ్రెష్, ఫ్యూర్ అండ్ న్యాచురల్ వంటి సంస్థలను కొనుగోలు చేసి డబుల్, ట్రిబుల్‌ఫ్రెంకి విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సూపర్ మార్కెట్లు, బ్లాక్‌మని కేంద్రాలు, వీరు కలెక్ట్ చేసి క్యాష్‌కి టాక్స్ కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఈ డబ్బు మళ్లీ ఎన్నికలలో ఓట్లనుకొనుగోలుకు చంద్రబాబు పనికొస్తుందని ఎద్దేవా చేశారు.ఈ స్థితిలో రెడ్లు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే 2009 నుంచి మనలకు పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. రెడ్ల జాతిని పునర్నించడానికి సహాయ సహకారాలు అందించాలని లేదంటే రెడ్లు శాశ్వతంగా నష్టపోతారన్నారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వంకావచ్చు, ప్రస్తుతం పేరుకే రెడ్ల నాయకులు అధికారంలో ఉన్నారనన్నారు. ఆర్థికంగా లబ్ధిపొందేది కమ్మవారేనన్నారు. కులం రాజకీయ నాయకులమీద వారి పార్టీల మీదాధారపడినంతకాలం మనకు ఈ దుస్థితి తప్పదని పేర్కొన్నారు.